# మువ్వన్నెల రెపరెపలు

**ఘనంగా గణతంత్ర వేడుకలు**

**వాడవాడలా జాతీయ జెండావిష్కరణ • ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**


గద్వాల జిల్లా కేంద్రంలో జెండావిష్కరిస్తున్న కలెక్టర్ సంతోష్


వనపర్తి జిల్లా కేంద్రంలో జెండావిష్కరిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ సంస్థల ఎదుట మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. వేకువ జామునుంచే చిన్నారులు ప్రధాన రహదారుల వెంట ప్రభాతభేరి నిర్వహించి జాతీయ నాయకుల నినాదాలతో హోరెత్తించారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. యువకులు ద్విచక్రవాహనాలతో భారీ జాతీయ జెండాను చేతబూని రోడ్ల వెంట ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఇటీవల నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. ఆటో స్టాండ్ల వద్ద యూనియన్ నాయకులు, ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకు కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. గద్వాల, అలంపూర్, వనపర్తి ఎమ్మెల్యేలు కృష్ణమోహన్‌రెడ్డి, విజయుడి, మేఘారెడ్డి, కలెక్టర్లు సంతోష్, ఆదర్శ్‌సురభి, ఎస్పీలుజాతీయ జెండాను ఆవిష్కరించారు.

– నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, జనవరి 26


అలంపూర్ చౌరస్తాలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయుడు.


గద్వాల జిల్లా కేంద్రంలో బాలిక నృత్యం


గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయం ఎదుట..


గద్వాల కలెక్టరేట్ ఎదుట జెండాకు వందనం చేస్తున్న అధికారులు


గద్వాల మున్సిపల్ కార్యాలయంపై జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ కేశవ్


గద్వాల బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండావిష్కరిస్తున్న నాయకులు


కొత్తకోట తాసీల్దార్ కార్యాలయంలో జెండావిష్కరిస్తున్న నాయకులు



ధరూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల విన్యాసాలు


గద్వాల జిల్లా కేంద్రంలో బాలిక నృత్యం


అలంపూర్ మున్సిఫ్ కోర్టు ఎదుట జెండావందనం చేస్తున్న జడ్జి మిథున్ తేజ


.మానవపాడులో ఐసీడీఎస్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న సీడీపీవో సుజాత


అలంపూర్‌లో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న తాసీల్దార్ మంజుల


గద్వాల జిల్లా కేంద్రంలో బాలిక నృత్యం


కొత్తకోటలో మున్సిపల్ కార్యాలయం వద్ద జెండావిష్కరణలో బీఆర్ఎస్ నాయకులు



అయిజ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండావిష్కరిస్తున్న నాయకులు


వడ్డేపల్లిలో జాతీయ నేతల వేషధారణలో చిన్నారులు


గద్వాల జిల్లా కేంద్రంలో గిరిజన బాలికల డ్యాన్స్


కొత్తకోటలో చిన్నారుల డ్యాన్స్


గద్వాల జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ కళాశాలలో మహాత్ములకు నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.

NT-327012-All

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

## ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ ఫలాలు అందాలి

● **వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి టౌన్/గోపాల్‌పేట/ఖిల్లాఘణపురం/పెద్దమందడి, జనవరి 26: ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను పార్టీలకతీతంగా పారదర్శకంగా నిజమైన ప్రతి లబ్ధిదారుడికి అందేవిధంగా చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఆదివారం వనపర్తి మండలంలోని అప్పాయిపల్లి, గోపాల్‌పేట మండలంలోని చెన్నూరు, ఏదుల మండలంలోని చీర్కపల్లి, మండలంలోని సల్కలాపూర్, పెద్దమందడి మండలంలోని మం గంపల్లిలో ఎమ్మెల్యే మేఘారెడ్డితో కలిసి కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఆత్మీ య భరోసా, రైతు భరోసా పథకాలను గ్రామసభ నిర్వహించి ప్రారంభించారు. ప్రారంభానికి ముందు గ్రామస్తులకు సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని వీడియో ద్వారా వినిపించారు. అనంతరం పథకాల ఎంపిక లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వ్యవసాయ అధికారి గోవింద్‌నాయక్, వనపర్తి తాసీల్దార్ రమేశ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.


చెన్నూరులో ప్రొసిడింగ్ పత్రాలను అందజేస్తున్న వనపర్తి ఎమ్మెల్యే, కలెక్టర్

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

● **ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి**

గట్టు/ధరూర్/మల్దకల్, జనవరి 26: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గట్టు మండలంలోని ఆరగిద్ద, ధరూర్ మండలంలోని అల్వాల్‌పాడు, మల్దకల్ మండలంలోని నాగర్‌దొడ్డిలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల పథకాలకు సంబంధించి ఒక్కో స్కీంకు సంబంధించి ఐదుగురు లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుభరోసా నిధులు అర్ధరాత్రి నుంచి రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. కలెక్టర్ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజాపాలన పథకాలకు సంబంధించి ఎవరూ అపోహలు పెట్టుకోవద్దని కోరారు. అర్హులైన ప్రతిఒక్కరికి లబ్ధి చేకూరుతుందని చెప్పారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి గోవిందయ్య, తాసీల్దార్ వీరభద్రప్ప, ఎంపీడీవో చెన్నయ్య, ఏవో హనుమంతురెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.


అల్వాల్‌పాడ్‌లో ప్రొసిడింగ్‌ను అందజేస్తున్న గద్వాల ఎమ్మెల్యే, కలెక్టర్